వాస్తవాలు పలుకు
DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం 25-05-2026

# సరస్వతి అంత్య పుష్కరాల్లో 108 సిబ్బంది విశిష్ట సేవలు..

- సరస్వతి ఘాట్ వద్ద సేవలందిస్తున్న ఎదిర 108 అంబులెన్స్..
- వాంతులు, విరోచనాలతో బాధపడుతున్న వారిని పిహెచ్సికి తరలింపు..

3





# రెచ్చిపోతున్న మట్టి మాఫియా

- పంట పొలాలకు అనుమతులు..
- ఇటుక బట్టీలకు తరలింపు..
- లారీలు టిప్పర్లలో టన్నులకొద్దీ తరలుతున్న మట్టి..
- ఓ గిరిజన నేత ఓ మైనార్టీ నేత అండదండలతో..
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం..

2

ఏ దందా లేక మట్టి దందను రాత్రి పగలు తేడా లేకుండా మూడు పువ్వులు ఆరు కాయలుగా జోరుగా కొనసాగిస్తున్నారు రైతుల పంట పొలాలకు అంటూ అనుమతులు తీసుకొని ఏకంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ శివారులోని బొబ్బిలి చెరువు నుండి పెద్ద గోల్కొండ, రావిర్యాల, ప్రాంతాలకు ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు టన్నుల కొద్ది మట్టిని లారీలలో టిప్పర్లు ఇతర ప్రాంతాలకు జాతీయ రహదారిపై నుండి తరలిస్తున్న ఒక్క అధికారి కూడా కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు ప్రాంతం కానీ ప్రాంతానికి మట్టి తరలుతున్న అధికారులు కిమ్మనకుండా ఉంటున్నారు ఈ మట్టి దందా షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతున్న చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి..

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త

## వెంకటాపూర్ రైతుల సేవలో రారాజులు



- రూ.2 కోట్లతో భవన నిర్మాణాలు
- పిఏసిఎస్ కు శాశ్వత • ఆదాయానికి కృషి
- రైతుల ధాన్యం కొనుగోలులో పారదర్శకత
- రైతులకు రుణాలు
- నిబద్ధతతో వ్యవహరిస్తున్న సెక్రటరీ

3



## పుసూరు–ఎడుజర్లపల్లి రహదారి గుంతలమయం

- ప్రజలకు నరకయాతన.. వెంటనే మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థుల డిమాండ్
- గ్రామస్థులు నిత్యం అవస్థలు పడుతున్నారు.
- సమస్యను పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

4



# రెచ్చిపోతున్న మట్టి మాఫియా

- పంట పొలాలకు అనుమతులు..
- ఇటుక బట్టీలకు తరలింపు..
- లారీలు టిప్పర్లలో టన్నులకొద్దీ తరలుతున్న మట్టి..
- ఓ గిరిజన నేత ఓ మైనార్టీ నేత అండదండలతో..
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం..

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(మే24):::**

ఏ దందా లేక మట్టి దందను రాత్రి పగలు తేడా లేకుండా మూడు పువ్వులు ఆరు కాయలుగా జోరుగా కొనసాగిస్తున్నారు రైతుల పంట పొలాలకు అంటూ అనుమతులు తీసుకొని ఏకంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ శివారు లోని బొబ్బిలి చెరువు నుండి పెద్ద గోల్కొండ, రావిర్యాల, ప్రాంతాలకు ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు టన్నుల కొద్ది మట్టిని లారీలలో టిప్పర్లు ఇతర ప్రాంతాలకు జాతీయ రహదారిపై నుండి తరలిస్తున్న ఒక్క అధికారి కూడా కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు ప్రాంతం కానీ ప్రాంతానికి మట్టి తరలుతున్న అధికారులు కిమ్మనకుండా ఉంటున్నారు ఈ మట్టి దందా షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతున్న చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి..





**రైతుల పంట పొలాలకు మాత్రమే అనుమతి ఇచ్చాం..**

**కరుణశ్రీ, ఇరిగేషన్ ఈఇ..**

షాద్ నగర్ పరిధిలోని బొబ్బిలి చెరువు నుండి కేవలం రైతుల పంట పొలాలకు మాత్రమే నల్ల మట్టి తరలించడానికి అనుమతులు ఇచ్చమని ఇటుక బట్టీలకు మాత్రం కాదని ఇంతకు ముందే ఓ సారి ఇలా చేస్తే నిలిపివేషామని ప్రస్తుతం విషయం తెలుసుకొని చర్యలు తీసుకుంటం..

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**బోనకల్,మే 25,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన యనమద్ది కుశలమ్మ 22వేలు రూపాయలు,నాగనబోయిన రామరావు 15వేలు,పెద్దప్రోలు రాములు 15500,భారతమ్మ 12500 రూపాయల చెక్కులు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 4గురు ఆదివారం లబ్దిదారులకు చెక్కుల ను అందచేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదప్రజల వైద్య ఖర్చుల నిమిత్తం ప్రవేశ పెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రతీ ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.






# వెంకటాపూర్ రైతుల సేవలో రారాజులు





- రూ.2 కోట్లతో భవన నిర్మాణాలు
- పిఎసిఎస్ కు శాశ్వత ఆదాయానికి కృషి
- రైతుల ధాన్యం కొనుగోలులో పారదర్శకత
- రైతులకు రుణాలు
- నిబద్ధతతో వ్యవహరిస్తున్న సెక్రటరీ
- రైతులకు రుణాలు చెల్లించడంలో ముందంజ
- రైతుల సేవకే నా జీవితం అంకితం
- డైరెక్టర్ల సహకారంతో మరింత అభివృద్ధి చేస్తా
- పిఎసిఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి







**డీ డీ 9 వార్త, ములుగు :**

వెంకటాపూర్ పిఏసిఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి నిస్వార్థపరుడు, నిబద్ధత క్రమశిక్షణ కు మారు పేరుగా నిలుస్తూ.., రైతుల సేవలో నిమగ్నమయ్యాడు. తాను పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రైతులకు నిస్వార్ధంగా సేవలు అందిస్తున్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయడంతో పలువురు ఆయనను ఆదర్శంగా తీసుకుంటున్నారు. ములుగు జిల్లాలోని వెంకటాపూర్ పిఎసిఎస్ చైర్మన్, వైస్ చైర్మన్ సీతారామారావు, డైరెక్టర్లు సమన్వయంతో వ్యవహరిస్తూ, సహకార సంఘాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్తున్నారు. 2020 సంవత్సరంలో జరిగిన సహకార సంఘం ఎన్నికల్లో కుమారస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రైతుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కుమారస్వామి శక్తి వంచన లేకుండా రైతుల అభివృద్ధికి కృషి చేశారు. వెంకటాపూర్ పిఏసిఎస్ పరిధిలో 3733 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంతో పాటు నల్ల గుంట పెద్దాపూర్, తదితర గ్రామాల పరిధిలోని రైతులు వస్తారు. వీరికి సుమారు రూపాయలు 11 కోట్లు పంట రుణాలు అందించారు. రైతులకు నాణ్యమైన వరి విత్తనాలు, అందుబాటులో ఉంచడం, అవసరాన్ని బట్టి ఎరువులు అందుబాటులోకి ఉంచడం తో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రూపాయలు 36 లక్షలతో నల్ల గుంట గ్రామంలో 500 మెట్టుకు టన్నుల సామర్థ్యం గల అగ్రికల్చర్ అవుట్లెట్ నిర్మాణం చేశారు. అలాగే మండల కేంద్రంలో 1 కోటి 25 లక్షలతో మూడంతస్తుల భవనం నిర్మాణం చేసి సొసైటీ కి ఆదాయం సమకూర్చే విధంగా చర్యలు తీసుకున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ లో నాలుగు షట్టర్లతో కూడిన గదులను కిరాయికి ఇచ్చి అదనంగా ఆదాయాన్ని సమకూర్చారు. ఫస్ట్ ఫ్లోర్ లో షాపింగ్ పర్పస్ లో నిర్మాణం చేశారు. సెకండ్ ఫ్లోర్ లో ఆఫీసు కార్యకలాపాలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేశారు. రైతులు పండించే వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సహకార సంఘం పరిధిలోపల ఈ సీజన్లో మూడు కేంద్రాలు ఏర్పాటుv చేశారు. ఒకటి నల్లగుంట, రెండు వెంకటాపూర్, మూడు జవహర్ నగర్ గ్రామాలలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తారు. సహకార సంఘం లో సెక్రటరీగా యా సంశంకరయ్య నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ రైతు సేవలో తరిస్తున్నారు.

# పూర్వకాల రహదారులకు పూర్వ వైభవం..

- 1956 గోదావరి వరదల చరిత్రను గుర్తుచేసిన రైతాంగం..
- మూడు పంచాయతీల రైతులకి భారీ ఊరట..



**మే24 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం వి.ఆర్.కే పురం గ్రామపంచాయతీ పరిధి నుండి ఉప్పేడు వీరాపురం మీదుగా గోదావరి ఒడ్డున ఉన్న పంటచేలలకు రహదారి నిర్మాణం చేపట్టేందుకు రైతులు గత వారం వెంకటాపురం తహసీల్దార్ గారికి మెమొరండం అందజేయగా, వెంటనే స్పందించిన అధికారులు సంబంధిత ప్రాంతాల్లో సర్వే నిర్వహించారు.

రెవెన్యూ పాత లెక్కల ప్రకారం 1953 సంవత్సరానికి ముందు వి.ఆర్.కే పురం, పాత్రాపురం, నర్సిటిగూడెం గ్రామాలు గోదావరి ఒడ్డున ఉండేవని, 1956 గోదావరి వరదల కారణంగా గ్రామాలు దెబ్బ తినడంతో ప్రజలు ఎత్తయిన ప్రాంతాలకు వలస వెళ్లి ప్రస్తుతం ఉన్న గ్రామపంచాయతీలుగా ఏర్పడి నివసిస్తున్నట్లు రైతులు తెలిపారు.

గోదావరి ఒడ్డున ఉన్న పంట భూములకు రైతులు ప్రతిరోజూ 5 నుండి 6 కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఉండటంతో రహదారి నిర్మాణం అత్యవసరమైందని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన అధికారులు పాత రెవెన్యూ నక్షాల ఆధారంగా రోడ్ల వెడల్పును గుర్తించి, సుమారు 30 అడుగుల వెడల్పుతో రహదారి సరిహద్దులను గుర్తిస్తూ సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. రైతుల సమక్షంలో సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేయనున్నారు.

వి.ఆర్.కే పురం, ఉప్పేడు వీరాపురం, పాత్రాపురం గ్రామపంచాయతీల పరిధిలోని రైతులకు ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా మారనుందని రైతులు తెలిపారు. ముఖ్యంగా మిర్చి, ధాన్యం తదితర పంటల రవాణాకు లారీలు నేరుగా పంటచేలల్లోకి వెళ్లే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.

రైతుల విజ్ఞప్తికి వెంటనే స్పందించి సహకరించిన వెంకటాపురం తహసీల్దార్ అలాగే మండు టెండలను సైతం లెక్కచేయకుండా సర్వే నిర్వహించిన సర్వేయర్ పాయం వీరస్వామికి మూడు గ్రామపంచాయతీల రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మూడు గ్రామపంచాయతీల రైతులు, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సరస్వతి అంత్య పుష్కరాల్లో ములుగు జిల్లా 108 సిబ్బంది విశిష్ట సేవలు..



- సరస్వతి ఘాట్ వద్ద సేవలందిస్తున్న ఎదిర 108 అంబులెన్స్..
- వాంతులు, విరోచనాలతో బాధపడుతున్న వారిని పిహెచ్సికి తరలింపు..

**మే24 డిడి9 వార్త వెంకటాపురం.**

కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతి నది అంత్య పుష్కరాలలో ములుగు జిల్లా 108 అంబులెన్స్ సిబ్బంది విశిష్ట సేవలు అందిస్తున్నారు. ఈ నెల 21వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు జరుగుతున్న పుష్కరాలలో భాగంగా సరస్వతి ఘాట్ వద్ద ఏదిరా 108 అంబులెన్స్ సిబ్బంది భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు.

పుష్కర స్నానాలకు భారీగా తరలివస్తున్న భక్తుల్లో కొంతమంది సృహ తప్పడం, వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురికావడంతో వారికి అక్కడికక్కడే ప్రథమ చికిత్స అందించి, అవసరమైన వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించినట్లు సిబ్బంది తెలిపారు. పుష్కరాలలో భాగంగా మొదటి మూడు రోజులుగా ములుగు, మేడారం బేసిక్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ సిబ్బంది నిరంతర సేవలు అందిస్తున్నారు. ఈ సేవల్లో ఈఎంటీ రాజ్‌కుమార్, పైలట్ మంచికంటి వెంకటేష్ కీలకంగా వ్యవహరించారు.వారి సేవలను వరంగల్, జయశంకర్ భూపాలపల్లి ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్, ఎగ్జిక్యూటివ్ మేనేజర్ రాజు మరియు పలువురు ఉన్నతాధికారులు అభినందించారు.కాళేశ్వరం పుష్కర సేవలకు ములుగు జిల్లా నుండి సిబ్బందిని ఎంపిక చేసిన ములుగు మేనేజర్ శివకుమార్, ఎగ్జిక్యూటివ్ మేనేజర్ పి. రాజ్‌కుమార్‌లకు 108 సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# రామగుండం టీఆర్ఎస్ ఇంచార్జీగా అందె సదానందం

- జెండా పండుగ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తాం : అందె సదానందం

**పెద్దపల్లి బ్యూరో, మే 24 (డిడి9 వార్త):**

తెలంగాణ రక్షణ సేన పార్టీ (టీఆర్ఎస్) రామగుండం నియోజకవర్గ ఇంచార్జిగా అందె సదానందను పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత నియమించారు. ఈ సందర్భంగా అందె సదానందం మాట్లాడుతూ..., పార్టీ అధిష్టానం మే 20 నుంచి జూన్ 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జెండా పండుగ కార్యక్రమాల నేపథ్యంలో నియోజకవర్గ ఇంచార్జీలను ప్రకటించిందని తెలిపారు. అందులో భాగంగా తనను రామగుండం నియోజకవర్గ ఇంచార్జిగా నియమించడం పట్ల పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రామగుండం నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌తో పాటు అంతర్గాం, పాలకుర్తి మండలాల్లోని ప్రతి గ్రామంలో జెండా పండుగ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి, సంస్థను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అందె సదానందం స్పష్టం చేశారు.

# గిరిజన దర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

**భద్రాచలం , మే 24 , డిడి9 వార్త**



భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం జరిగే గిరిజన దర్బార్‌కు అధికారులంతా సకాలంలో హాజరు కావాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్ తెలిపారు. అలాగే గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని కోరారు. ఉదయం 10.30 గంటల వరకు అధికారుల సమావేశ మందిరంలో హాజరు కావాలని పేర్కొన్నారు.



# వేం నరేందర్‌రెడ్డి నా ఆత్మీయ సోదరుడు

- **సన్మాన సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**జనగామ మే 24 (డిడి 9 వార్త ) బ్యూరో**

రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డితో తనకు 42 ఏళ్లుగా విడదీయరాని అనుబంధం ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. హన్మకొండ హంటర్‌రోడ్డులోని డి కన్వెన్షన్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వేం నరేందర్‌రెడ్డి సన్మానోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేం నరేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

సభలో కడియం శ్రీహరి మాట్లాడుతూ.. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత తొలిసారిగా పరిచయమైన కుటుంబం వేం నరేందర్‌రెడ్డి కుటుంబమని తెలిపారు. తన రాజకీయ ప్రయాణంలో ఆయన అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలిగా డాక్టర్ కడియం కావ్య ఎంపిక కావడానికి వేం నరేందర్‌రెడ్డి ప్రోత్సాహమే కారణమని వెల్లడించారు. కడియం కావ్య రాజకీయ ప్రస్థానానికి బాటలు వేసిన వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కడియం శ్రీహరి పేర్కొన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని కోటి 10 లక్షల కుటుంబాలకు 'ఇందిరా కుటుంబ భీమా' పథకం ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వేం నరేందర్‌రెడ్డి సహకారంతో ఉమ్మడి వరంగల్ జిల్లాకు వేల కోట్ల రూపాయల నిధులు మంజూరవుతున్నాయని, ఆ నిధులతో ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దేశంలో కుల, మత విద్వేషాలతో రాజకీయాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక సమానత్వం కోసం కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో కుల, మత వివక్షలు లేని సమాజం రావాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, కె.ఆర్. నాగరాజు, గండ్ర సత్యనారాయణ, జాటోత్ రామ్‌చందర్ నాయక్, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, లింగాల జగదీష్‌చందర్ రెడ్డి, కార్పొరేషన్ ఛైర్మన్లు, పీసీసీ ప్రతినిధులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# హెచ్‌సీఏ ఆధ్వర్యంలో ఉచిత క్రికెట్ సమ్మర్ కోచింగ్ క్యాంపు ప్రారంభం

**భద్రాచలం , మే 24 , డిడి9 వార్త**

భద్రాచలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత క్రికెట్ కోచింగ్ క్యాంపు ఆదివారం ప్రారంభమైంది. ఈ శిక్షణ శిబిరంను భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్, హెచ్‌సీఏ ఉమ్మడి జిల్లా కార్యదర్శి చెరుకూరి వెంకట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతానికి చెందిన యువ క్రీడాకారులు క్రికెట్‌లో ప్రతిభ



కనబర్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ దాగి ఉందని, సరైన శిక్షణతో వారు



ఉన్నత స్థాయికి చేరుకోగలరని పేర్కొన్నారు. హెచ్‌సీఏ ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శి చెరుకూరి వెంకట్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రికెట్ ప్రతిభను వెలికితీసి ఉన్నత శిఖరాలకు చేర్చడమే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లక్ష్యమని తెలిపారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంత యువత ఈ ఉచిత కోచింగ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. ఈ ఉచిత క్రికెట్ సమ్మర్ కోచింగ్ క్యాంపులో కోచ్‌లుగా కుప్పాల చరణ్ తేజ, రవితేజ, శ్రీకాంత్ శిక్షణ అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, తల్లిదండ్రులు, అకాడమీ ప్రతినిధులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# జోన్ చైర్‌పర్సన్ సమక్షంలో చలివేంద్రాల ప్రారంభం

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న మేయర్ మహంకాళి స్వామి**
- **నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి సౌకర్యం**



**పెద్దపల్లి బ్యూరో, మే 24 (డిడి9 వార్త):**

నగర ప్రజలకు ఎండాకాలంలో ఉపశమనం కల్పించేందుకు నగరపాలక పరిధిలో పలు ప్రాంతాల్లో చలివేంద్రాలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహంకాళి స్వామి హాజరుకాగా, జోన్ చైర్‌పర్సన్ నార్ల ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

లక్ష్మీనగర్ జీడీకే లేబర్ అడ్డా, కళ్యాణ్‌నగర్ హోల్‌సేల్ మార్కెట్, గౌతమినగర్ సెంటర్, మున్సిపల్ కార్పొరేషన్ గేట్ సమీపం, గోదావరిఖని బస్టాండ్ ఎంట్రెన్స్, ఎఫ్‌సీఐ ఎక్స్ రోడ్ ఎన్‌టీపీసీ ప్రాంతాల్లో చలివేంద్రాలను ప్రారంభించారు.

ఈ చలివేంద్రాల ఏర్పాటుకు కీ.శే. నార్ల సత్యనారాయణ జ్ఞాపకార్థంగా నార్ల ప్రసాద్, కీ.శే. కొలిపాక బుచ్చయ్య జ్ఞాపకార్థంగా కొలిపాక సతీష్ సహకారం అందించారు. అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని, స్ఫూర్తి లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని, వాసవి లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని, లయన్స్ క్లబ్ ఆఫ్ జ్యోతి నగర్, ప్రగతి క్లబ్బులు కూడా తమ వంతు సహకారం అందించాయి.

ఈ కార్యక్రమంలో ప్రమోద్ కుమార్ రెడ్డి, బంక రామస్వామి, రాజేందర్, కొమురవెల్లి సుధాకర్, మామిడిపల్లి శ్రీధర్, రేణుకుంట చందర్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









# పుసూరు–ఎడుజర్లపల్లి రహదారి గుంతలమయం

- **ప్రజలకు నరకయాతన.. వెంటనే మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థుల డిమాండ్**

**వాజేడు మే 24 (డిడి9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల సమీపంలోని పుసూరు నుండి ఎడుజర్లపల్లి గ్రామం మధ్య ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. సుమారు 2 నుండి 3 కిలోమీటర్ల మేర రహదారి పూర్తిగా దెబ్బతిని వాహనదారులు, గ్రామస్థులు నిత్యం అవస్థలు పడుతున్నారు. ఈ రహదారిపై ప్రయాణం చేయడం ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ సమస్యను పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పుసూరు -ఎడుజర్లపల్లి రహదారి ని

అధికారులు వెంటనే స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలి" అని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





# రామాలయంలో కిక్కిరిసిన భక్తులు

- మండుటెండని సైతం లెక్కచేయని భక్తులు
- ఆర్జిత సేవలన్నీ రద్దు చేసిన దేవస్థానం అధికారులు
- క్యూలైన్‌లో రామయ్య దర్శనం కోసం భక్తులు ఎదురుచూపులు
- వేసవి సెలవులతో భక్తుల రద్దీ

**భద్రాచలం , మే 24 , డిడి9 వార్త**

భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆలయంలో ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. ఒక వైపు వేసవి ఉష్ణోగ్రత 42 నుంచి 45 డిగ్రీల మధ్య ఉన్నా రామ భక్తులు రామయ్య దర్శనం కోసం వేచి ఉన్నారు. శనివారం సాయంత్రంకే భక్తులు భద్రాచలం చేరుకోవడంతో దేవస్థానం సత్రాలు, కాటేజీలతో పాటు ప్రయవేటు లాడ్జీలు, వసతి గృహాలు సైతం భక్తులతో నిండిపోయాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచే భక్తులు పవిత్ర గోదావరి నదిలో స్నానాలు ఆచరించి స్వామి వారి దర్శనం కోసం బారులు తీరారు. భక్తుల రద్దీ విపరీతంగా ఉండటం, వేసవి వేడి కారణంగా రామాలయంలో ఆర్జిత సేవలన్నీ రద్దు చేసి భక్తులకు నేరుగా స్వామి వారి దర్శనం, శీఘ్ర దర్శనం కల్పించారు. రామయ్య దర్శనానికి కనీసం 3 నుంచి 4 గంటలు ఎదురుచూడాల్సి వచ్చింది. అలాగే భక్తులకు మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లు అందించారు. వేసవి తాపాన్ని ఎదుర్కొనేందుకు క్యూలైన్ల వద్ద భారీ ఎయిర్ కూలర్లు ఏర్పాటు చేశారు. మిథిలా ప్రాంగణం చుట్టూ యాత్రికుల బస్సులు, కార్లతో రామాలయం పరిసర ప్రాంతాలు కోలాహలంగా కనిపించాయి.

**వైభవంగా భద్రాద్రి రామయ్య కల్యాణం**

భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారి నిత్యకల్యాణం ఆదివారం వైభవంగా జరిగింది. తొలుత స్వామి వారిని మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ బేడా మండపానికి తీసుకొచ్చారు. అనంతరం కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు వేదాశీర్వచనం నిర్వహించారు. కళ్యాణం పూర్తయిన తర్వాత కళ్యాణ దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు కల్యాణంలో పాల్గొన్న వారికి అందజేశారు. అదేవిధంగా ఆదివారం సందర్భంగా అంతరాలయంలో స్వామి వారికి అభిషేకం నిర్వహించారు.

# ప్రభుత్వం సవరించిన కనీస వేతనాలను పునర్ పరిశీలన చేయాలి

- శాస్త్రీయ పద్ధతిలో కనీస వేతనం 26,000/ గా నిర్ణయించి అమలు చేయాలి
- ఐ కృష్ణ.ఐ ఎఫ్ టీ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు.



**డిడి9వార్త / రామగుండం మే 25:**

ఈరోజు గోదావరిఖని గాంధీ నగర్ లోని ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో భారత కార్మిక సంఘాల సమస్య (ఐ ఎఫ్ టి యూ ) పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు. రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ. మాట్లాడుతూ... సుమారు దశాబ్దన్నర కాలంగా కనీస వేతనాలు సవరింపు కోసం నిరీక్షిస్తున్న కార్మికులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరాశే మిగిలించింది కార్మికులు ఉన్న వేతనాల్లో కోతనే ఎదుర్కోవాల్సి వస్తుందని రెండేళ్లుగా కనీస వేతనాలను సవరించండి అని జీవులను విడుదల చేయండి అంటూ 73.రకాల షెడ్యూలు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. వివిధ రూపాలలో ఆందోళనలు ధర్నాలు కార్యక్రమాలు చేపట్టారు ఫలితంగా దేశంలో ఎక్కడలేని విధంగా దేశానికే ఆదర్శవంతమైన రీతిలో కనీస వేతనాలను శాస్త్రీయ పద్ధతిలో సవరించి అమలు చేస్తానని ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని వారి జీవన ప్రమాణాలను దెబ్బతీసే రీతిలో కనీస వేతనాలను సవరించడం అత్యంత అన్యాయమైన చర్య అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కార్మిక జీవితాలు అంటే జీవన ప్రమాణాలు అంటే అపహాస్యం అవహేళన అందుకే కనీస వేతనాలు పెంపుకు ప్రతిపాదికను, ప్రామాణికతలను పట్టించుకోలేదని అంతేకాదు కనీస వేతనాలను రాష్ట్రంలో మూడు జోన్లుగా విభజించడం గ్రామీణ ప్రాంతాలు మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్ గా విభజించి వేతనాలను వేరువేరుగా ప్రకటించడం అత్యంత దుర్మార్గమైనదని అన్నారు ఈ జోనల్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని ఈ చర్యను ఐఎఫ్టియు తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు.అదేవిధంగా వేతనాలను నాలుగు కేటగిరీలుగా విభజించి అన్ని రంగాలలో ఒకే రీతిలో వేతనాలు పెంచడం వలన గతంలో ఎంప్లాయిమెంట్స్ లో వివిధ రకాల పనులకు వివిధ రకాల ఉన్న పద్ధతి లేకుండా పోతుందని దీనివలన కార్మికులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అత్యంత విచారకరమైన విషయం అని వేతనాల సవరింపు సందర్భంగా కరువు భత్యం (వి డి ఏ) ప్రస్తావించకపోవడం విచారకరమన్నారు. పెరుగుతున్న ధరలను కార్మికుల జీవన ప్రమాణాలను ఇతర మౌలిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని కనీస వేతనాన్ని సవరించి 26000/ ఉండే విధంగా నిర్ణయించి అమలు చేయాల్సిందిగా ఐఎఫ్టియు డిమాండ్ చేస్తుంది అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి సర్కారు కనీస వేతనాల సవరింపు విధానం ఉన్నది వేతనాల సవరింపు విధానాన్ని పరిశీలిస్తే ఈ కనీస వేతనాల పెంపుకు మెచ్చుకున్న ప్రాతిపదిక ఏమిటో పరిగణంలోకి తీసుకున్న ప్రామాణికతలు ఏమిటో స్పష్టత లేదన్నారు .ఈ అస్పష్టత అసమర్థ్యాలే రేవంత్ రెడ్డి సర్కార్ వేతనాల సవరింపులో శాస్త్రీయ ప్రమాణాలు లోపించడం 1948 కనీస వేతనాల చట్టం నిర్దేశిత అంశాలను అక్రయిడ్ ఫార్ములా 1991లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు భిన్నంగా ఈ వేతనాలు సవరింపు జరిగిందని స్థూలంగా చెప్పాలంటే భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం వ్యతిరేకంగా ఈ సవరింపు ఉందని భారత కార్మిక సంఘాల సమస్య (ఐ ఎఫ్ టీ యు) జిల్లా కమిటీ అభిప్రాయపడింది రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల సవరింపు విధానం వల్ల కోటి 11 లక్షల మంది కార్మికుల ప్రయోజనాలకు వారి సంక్షేమానికి గుడ్డలు పెట్టు అంటిదని ఇది రానున్న కాలంలో ప్రమాద గంటిక కూడా పెట్టుబడిదారీ యజమాన్యాలకు అనుకూలమైన విధానం కాంట్రాక్టు లేబర్ జీవో నెంబర్ 11. ప్రకారం రాష్ట్రంలో ఇప్పటికే కార్మికుల రూపాయల 13.098 నుండి 23,683 వరకు వేతనాలు పొందుతున్నారని ప్రస్తుతం ప్రభుత్వం సవరించిన వేతనాలను పరిశీలిస్తే పెద్దగా పెరిగింది ఏమీ లేదు ప్రస్తుతం అమల్లో ఉన్న జీవో నంబర్ నాలుగు ప్రకారం కొన్ని కేటగిరీలలో చాలా స్వల్పంగా ను మరికొన్ని కేటగిరీలలో పొందుతున్న వేతనం కంటే తగ్గిందని గత టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో కార్మికుల కార్మిక సంఘాల ఆందోళన ఫలితంగా కనీస వేతనాల సలహా బోర్డు కార్మికులకు కనీస వేతనం 18.009 కరువు పద్యాన్ని ఒక్కొక్క పాయింట్ కు 12. రూపాయలు ఉండాలని చేసిందని 2021 జూన్ 25న టిఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన ఐదు జీ ఓ లు నేటికీ గెజిట్ రాలేదని రెండున్నర ఏళ్ల అయినా కాంగ్రెస్ కూడా పట్టించుకోలేదని 73. షెడ్యూల్డ్ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు బేసిక్ వేతనం గురించి కనీసం ప్రస్తావన లేదన్నారు. సుదీర్ఘ కాలంగా కార్మిక సంఘాలు చేస్తున్న డిమాండ్ ను కనీస వేతనాల సలహా బోర్డు గతంలో 2021 చేసిన సిఫారసులను ప్రస్తుతం ఉన్న స్థితిలో పెరుగుతున్న నిత్యవసర ధరలు , కార్మికుల జీవన ప్రమాణాలు ఇతర మౌలిక అవసరాలను తీసుకొని ప్రస్తుత ముఖ్యమంత్రి చేసిన వేతనాల సవరింపు విధానాన్ని పునర్ పరిశీలన చేయాలని కనీస వేతనం 26,000 ఉండే విధంగా నిర్ణయించి అమలు చేయడానికి వీలుగా సవరించాలని జోనల్ విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతన సవరింపులో వీడియేను పరిగణములోకి తీసుకోవాలని ఐఎఫ్టియు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.



# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అంతర్గాం తహశీల్దారును సన్మానించిన టి టి ఎస్, జేఏసీ నాయకులు

**డిడి9వార్త / పెద్దపల్లి మే 25:**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామానికి చెందిన జేఏసీ నాయకులు అబ్దుల్ తాజుద్దీన్, అంగడాల నరసింహులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన అంతర్గాం తహశీల్దారును స్వాగతిస్తూ, శాలువలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా టి టి ఎస్ అంతర్గాం కాలనీ జేఏసీ నాయకులు అబ్దుల్ తాజుద్దీన్, అంగడాల నరసింహులు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించడం జరిగింది. అనంతరం టి టి ఎస్ అంతర్గాం కాలనీకి సంబంధించిన బర్మా కాందీ శీకుల కార్మికులు ఇండ్ల స్థలాలు కేటాయింపు లేకుండా, కార్మికులకు కొందరికి ఇల్లు కూలిపోయి, ఉండడానికి ఇల్లు లేని పరిస్థితి అని వెంటనే ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మా టి టి ఎస్ అంతర్గం కాలనీ కార్మికులకు త్వరగా న్యాయం చేయాలని అంతర్గాం తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగిందని జేఏసీ నాయకులు అబ్దుల్ తాజుద్దీన్, అంగడాల నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అబ్దుల్ తాజుద్దీన్, అంగడాల నరసింహులు కార్మిక నాయకులు, అధ్యక్షులు ఇండిబెల్లి రవీందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ ప్రభుత్వ భూములు,చెరువుల రక్షణకు చర్యలు తీసుకోవాలి

- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు,ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ వినతి

**రాజేంద్రనగర్ మే 24 డిడి 9 వార్త**

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములను అక్రమ ఆక్రమణల నుంచి రక్షించడంతో పాటు చెరువులు,కుంటలను సుందరీకరించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ని కోరారు.ఈ మేరకు బుద్ధ భవన్‌లోని హైడ్రా కార్యాలయంలో కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ముఖ్యంగా చెరువులు, కుంటల సంరక్షణతో పాటు వాటి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

మార్కండేయ నగర్‌లోని నర్సబాయ్ కుంటను సుందరీకరించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని,గగన్ పహాడ్‌లోని అప్ప చెరువును రక్షించి సుందరీకరణ చేపట్టాలని, అలాగే వైండల్ వద్ద ఉన్న పెద్ద చెరువు,శివరాంపల్లి లోని పల్లె చెరువు,రాజేంద్రనగర్‌లోని పత్తికుంట చెరువు పరిసరాలను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వ భూములను భవిష్యత్ అవసరాల దృష్ట్యా పరిరక్షించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వినతిపై స్పందించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్,ప్రభుత్వ భూముల రక్షణకు, చెరువులు,కుంటల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆక్రమణలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.





# రజక సర్పంచ్‌లపై దాడులను ఖండించిన గోపి రజక

**జనగామ మే 24 (డిడి 9 వార్త ) బ్యూరో**

రాష్ట్రంలో ఎన్నికైన రజక ప్రజాప్రతినిధులపై దాడులు, మానసిక ఒత్తిడులు, అభివృద్ధికి ఆటంకాలు సృష్టించడం ఆపాలని మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు కేతూరి శివన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని బుద్ధ భవనంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక మాట్లాడుతూ, రజక సర్పంచ్‌లపై దాడులు కొనసాగితే ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జిల్లా యూత్ అధ్యక్షుడు బుద్దారం శివకుమార్ మాట్లాడుతూ ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ములుగులో బిజెపి నిరాహార దీక్ష వాయిదా

- **బిజెపి ములుగు అర్బన్ అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ యాదవ్**

**డీ డీ 9 వార్త, ములుగు :**

భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా ఆధ్వర్యం లో ములుగు జిల్లా జనరల్ హాస్పిటల్ నందు నెలకొన్న సమస్యల పరిష్కారానికై తలపెట్టిన 48 గంటల నిరాహార దీక్ష కార్యక్రమాన్ని అనివార్య కరణాల వలన వాయిదా వేయడం జరిగిందని బీజేపీ ములుగు అర్బన్ అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది ,రాష్ట్రంలో నెలకొన్న రైతు సమస్యలపై రాష్ట్ర నాయకత్వం నేరుగా రైతులని కలిసి సమస్యలను తెలుసుకోవడం కొరకు బస్సు యాత్రలను చేపట్టడం జరుగుతుంది కావున రాష్ట్ర నాయకత్వం ఈ దీక్ష కార్యక్రమానికి హాజరు కాకపోవడం వలన ఈ యొక్క దీక్ష కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందని తదుపరి దీక్ష కార్యక్రమ కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.



# సామాన్య విద్యార్థుల కలలకు... అసలైన దిక్సూచి!







- **విద్యా క్షేత్రంలో 'కృష్ణవేణి వికాస్" విజయప్రస్థానం**
- **కార్పోరేట్ కు దీటుగా నాణ్యమైన విద్యా ప్రమాణాలు...**
- **పరిమిత సీట్లతో వ్యక్తిగత పర్యవేక్షణ..**
- **ఈ విద్యా సంవత్సరం నుంచే 'అడ్వాన్స్ కోచింగ్' కు శ్రీకారం..**

**పెద్దపల్లి బ్యూరో, మే 24 వార్త (డీడీ9 వార్త):**

తల్లిదండ్రుల నమ్మకానికి కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్న కృష్ణవేణి వికాస్ జూనియర్

**గోదావరిఖని విద్యాప్రస్థానంలో సరికొత్త చరిత్ర**

నాణ్యమైన బోధనకు, నమ్మకానికి మారుపేరుగా కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల

ఏదైనా ఒక విద్యాసంస్థ విజయాన్ని అందుకోవాలంటే దానికి అంకితభావం, పక్కా ప్రణాళిక ఎంతో అవసరం. 2013వ సంవత్సరంలో కేవలం 150 మంది విద్యార్థులతో అత్యంత సాధారణంగా ప్రారంభమైన కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల నేడు నాణ్యమైన విద్యా ప్రమాణాలతో 400 మందికి పైగా విద్యార్థులతో ఒక ప్రసిద్ధ విద్యా కేంద్రంగా విరాజిల్లుతుంది. ప్రస్తుతం బోధన, బోధనేతర సిబ్బంది కలిపి మొత్తం 33 మంది ఇక్కడ ఉపాధి పొందుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం శ్రమిస్తున్నారు.

**కార్పొరేట్ ప్రమాణాలు... ప్రత్యేక శిక్షణ**

కృష్ణవేణి వికాస్ కళాశాలలో విద్యార్థుల ఆసక్తులకు అనుగుణంగా ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి, సిఎసి, 7 ఎఇసి కోర్సులను అందిస్తున్నారు. కేవలం అకాడమిక్ విద్యకే పరిమితం కాకుండా ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునేలా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. అనుభవజ్ఞులైన నిపుణుల చేత ఎప్ సెట్ , జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్ వంటి పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ ఇస్తున్నారు. ప్రతిరోజు డైలీ అసెస్మెంట్ లు, వీక్లీ టెస్టు, ప్రత్యేక స్టడీ హవర్స్ నిర్వహిస్తున్నారు. కేవలం మార్కుల కోసమే కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ సామాజిక బాధ్యతను పెంపొందిస్తున్నారు.

**పరిమిత సీట్లు... వ్యక్తిగత పర్యవేక్షణ**

"ఒక్కో విద్యార్థి విజయం... మా బాధ్యత" అనే నినాదంతో కృష్ణవేణి వికాస్ విద్యాసంస్థలు పనిచేస్తున్నాయి. వ్యాపార ధోరణికి భిన్నంగా 300 సీట్లకు మించకుండా పరిమిత అడ్మిషన్లు మాత్రమే తీసుకుంటారు. దీని వల్ల ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ పెట్టడం సాధ్యమవుతుంది. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు, ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం అడ్వాన్సుడ్ కోచింగ్ ఇస్తూ అందరినీ సమానంగా ముందుకు నడిపిస్తున్నారు. లాభాపేక్ష లేని విద్యా సేవలో భాగంగా కృష్ణవేణి వికాస్ విద్యా సంస్థ తన సామాజిక బాధ్యతను ఘనంగా చాటుకుంటుంది. ప్రతి ఏటా ఆర్థికంగా వెనుకబడిన 10మంది పేద విద్యార్థులకు పూర్తిగా ఉచిత విద్య కల్పిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతోంది.

క్లర్క్ నుండి విద్యాసంస్థ అధినేతగా...

కృష్ణవేణి వికాస్ విద్యా సంస్థ విజయానికి వెనుక ఉన్న ప్రధాన శిల్పి సంస్థ చైర్మన్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం, వెన్కేపల్లి గ్రామానికి చెందిన సామాన్య దంపతులు ఓదెలు రాజమ్మ ల పెద్ద కుమారుడు అయిన ఆయన విద్యా ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకమని చెప్పవచ్చు. విద్యార్థి దశలోనే ఎన్నో కష్టాలను ఓర్చుకుంటూ ఎంఏ తెలుగు, బీఈడీ పూర్తి చేశారు. 1997 లో పేరం కనకయ్య విద్యాసంస్థలలో క్లర్క్ గా తన కెరీర్ ను ప్రారంభించారు. తాను ఎదగడమే కాకుండా సమాజంలో మరి కొంతమందికి ఉపాధి కల్పించాలని ఉన్నత ఆశయంతో 2013లో స్విస్ జూనియర్ కళాశాల ను కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల గా పేరు మార్చి విద్యార్థుల ప్రతిభను దేశవ్యాప్తంగా నిలబెట్టడమే ధ్యేయంగా ఆయన అడుగులు వేస్తున్నారు.

**విద్యార్థుల కలల సహకారమే మా లక్ష్యం!**

డాక్టర్ రవికుమార్ నాగండ్ల

కార్పొరేట్ కు దీటుగా సామాన్యులకు అందుబాటులో ఉండే ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నము. మా కళాశాలలో చేరే విద్యార్థులను ఇంటర్లో ఆణిముత్యాలుగా తీర్చిదిద్దుతున్నాం. పరిమిత సీట్లు, వ్యక్తిగత పర్యవేక్షణ, సొంత పిల్లల్లా చూసుకునే డైరెక్టర్ జమున మేడం. ఇవన్నీ విద్యను సేవాగా భావించి మేము చేస్తున్న కృషికి నిదర్శనాలు. అందుకే నేడు తల్లి దండ్రులు మాపై నమ్మకం ఉంచుతున్నారు.

**దేశవ్యాప్తంగా రాణిస్తున్న మా పూర్వ విద్యార్థులు!**

నాగండ్ల జమున కళాశాల డైరెక్టర్

కృష్ణవేణి వికాస్ నాణ్యమైన శిక్షణకు మా పూర్వ విద్యార్థుల విజయాలే నిదర్శనం. ఇక్కడ చదివిన ఎందరో విద్యార్థులు నేడు దేశ వ్యాప్తంగా డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, పోలీస్ అధికారులు, శాస్త్రవేత్తలు, సాఫ్ట్ వేర్ నిపుణులుగా రాణిస్తున్నారు. మా విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం. ఒకప్పుడు కార్పొరేట్ స్థాయి విద్య ప్రమాణాలు, మెరుగైన వసతులు అంటే కేవలం నగరాలకే పరిమితం అనే భావన ఉండేది. కానీ, ఆ రొటీన్ ట్రెండును బ్రేక్ చేస్తూ గ్రామీణ, సామాన్య, మధ్యతరగతి కుటుంబాల పిల్లల ఉన్నత విద్యా కళలను సహకారం చేస్తోంది గోదావరిఖనిలోని 'కృష్ణవేణి వికాస్' జూనియర్ కళాశాల. నాణ్యమైన విద్యా బోధనను వ్యాపారంగా కాకుండా ఒక సామాజిక బాధ్యతగా, సేవగా భావిస్తూ సాగుతున్న ఈ సంస్థ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తల్లిదండ్రుల మొదటి ఎంపికగా నిలిచింది. కేవలం 150మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ ప్రస్థానం నేడు వందలాదిమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ విజయవంతంగా ముందుకు దూసుకుపోతోంది.

# పేరుకే మండలం.. పాలన శూన్యం

- **మల్లంపల్లి మండల సమావేశంలో జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం ఘాటు విమర్శలు***

**డీ డీ 9 వార్త, ములుగు :**

భారతీయ జనతా పార్టీ మల్లంపల్లి మండల అధ్యక్షులు మహేందర్ యాదవ్ గారి ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు శ్రీ సిరికొండ బలరాం గారు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీ సిరి కొండా బలరాం గారు మాట్లాడుతూ, మల్లంపల్లి నూతన మండలంగా ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా కూడా పూర్తి స్థాయి పరిపాలన అందుబాటులోకి రాకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. కేవలం పేరుకే మండలంగా ప్రకటించి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు పరిపాలనా వ్యవస్థలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు.

మండల కేంద్రంలో ఇప్పటికీ పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, పూర్తి స్థాయి ఎంఆర్వో (MRO), ఎంపీడీవో (MPDO) కార్యాలయాలు వంటి అత్యవసర ప్రజా సేవా వ్యవస్థలు లేకపోవడం అత్యంత విచారకరమన్నారు. సరైన ప్రభుత్వ కార్యాలయాలు, సిబ్బంది, మౌలిక వసతులు లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించి మల్లంపల్లి మండలంలో పూర్తి స్థాయి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, ప్రజలకు అవసరమైన అన్ని వసతులు ఒకే చోట కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మల్లంపల్లి మండల ఇన్చార్జి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణకర్ గారు జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి గారు ఓబీసీ మోర్చా



జిల్లా అధ్యక్షులు దండిగా వెంకటేశ్వర్లు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్‌గౌడ్ మల్లంపల్లి మండల సీనియర్ నాయకులు బొమ్మరాజు సారన్న బండి బాబు గొట్టేముక్కల నరేష్ శర్మ మాలోత్ బాలాజీ ఎండిగ రాజు గోవిందు మహేందర్ గూడెల్లి కొమురెల్లి భూక్య వెంకటేష్ చింత నిప్పుల రాజన్న మాలోతు యాకూబ్ దండిగా అనిల్ బొమ్మ రావేనా అజయ్ గుంటుక సురేష్ బయ్య రాజేందర్ పాల్గొన్నారు.

# హైడ్రాకు ఏమి ఫిర్యాదు చేయాలో నేను చెబుతా

- 20 సంవత్సరాల తర్వాత జ్ఞానోదయం వచ్చిందా
- శంషాబాద్ భూ స్కాం బయటపెట్టినందుకు నన్ను బయటపెట్టాలని చూస్తుండ్రు
- ఎవరికి బయటపడే ప్రసక్తే లేదు
- అన్ని ఆధారాలతో 'భూ కుంభకోణం బయటపెడతా
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌పై
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆరోపణలు
- ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణలపై విచారణ జరపాలని డిమాండ్



**రాజేంద్రనగర్ మే 24 డిడి 9 వార్త**

నాలుగు సార్లు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించిన పాపానికి అభివృద్ధి చేయకుండా రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మైలార్దేవపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని బుద్ధ భవన్ లో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇచ్చిన వినతి పత్రంపై తోకల శ్రీనివాస్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు,చెరువులు ఆక్రమణలకు గురవుతున్నాయని ఇప్పుడు మాట్లాడుతున్న'ప్రకాష్ గౌడ్‌కు 20 సంవత్సరాల తర్వాత జ్ఞానోదయం వచ్చిందా అని ప్రశ్నించారు.ఇన్ని సంవత్సరాలు ఎమ్మెల్యేగా కొనసాగుతూ చెరువుల పరిరక్షణ,అభివృద్ధిపై ఎందుకు దృష్టి పెట్టలేదని నిలదీశారు.శంషాబాద్ ప్రాంతంలో జరుగుతున్న భూ కుంభకోణాలను తాను ఆధారాలతో బయటపెడుతున్నందుకే తనను భయపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.తమ కుటుంబ భూములపై తప్పుడు ఆరోపణలు చేసి, ఎఫ్‌టీఎల్,బఫర్ జోన్ పేరుతో అన్యాయంగా షెడ్లు, ఫ్యాక్టరీలు కూల్చివేశారని పేర్కొన్నారు.ఈ వ్యవహారం ప్రస్తుతం కోర్టులో పెండింగ్‌లో ఉందన్నారు. టీఎన్‌జీఓస్ కాలనీలో పార్క్ స్థలం ఆక్రమణ,మైలార్దేవుపల్లి సర్వే నెంబర్ 156/1లో ప్రభుత్వ భూముల అక్రమ లేఅవుట్లు, ఘాన్సీమియాగూడా,శంషాబాద్ ప్రాంతాల్లో రైతుల భూములపై అక్రమ గోదాముల నిర్మాణాలపై హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రకాష్ గౌడ్‌కు సవాల్ విసిరారు. నియోజకవర్గంలో జరిగిన భూ అక్రమాలు,అవినీతి వ్యవహారాలపై పూర్తి ఆధారాలతో త్వరలో ప్రజల ముందుకు వస్తామని శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీడియా ప్రతినిధులపై దాడులను ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలి

- మీడియా స్వేచ్ఛను హరించి వేస్తున్న అరాచక వాదులు
- అరాచక వాదులను అన్ని పార్టీలు బహిష్కరించాలి
- డిప్యూటీ సీఎం,మల్లు నందినీలకు చెడ్డపేరు తీసుకు వస్తున్న అరాచక వాదులు
- సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు

**బోనకల్,మే 24,(డీడీ9 వార్త):**

మీడియా ప్రతినిధులపై అరాచకవాదుల దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని, మీడియా స్వేచ్ఛను హరించి వేస్తున్న అరాచక వాదులను అన్ని పార్టీల వారు బహిష్కరించాలని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ కోరారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో ఆదివారము ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమపై వార్తా కథనాలు రాశారనే కక్షతో మండల పరిధిలోని చిన్నబీరవల్లి గ్రామానికి చెందిన పిల్లి రాహుల్, పాకాలపాటి మోహన్ రాయ్ కాంగ్రెస్ పేరుతో అరాచకాలు, దౌర్జన్యాలు చేస్తూ చివరకు మీడియా ప్రతినిధులపై దాడులు చేయటం హేయమైన చర్య అని వారు తీవ్రంగా ఖండించారు. పిల్లి రాహుల్, పాకాలపాటి మోహన్ రాయ్ ప్రతి విషయంలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకుల పేరు చెబుతూ అరాచకాలకు పాల్పడుతున్నారని, ఇలాంటి వారి వలన, కాంగ్రెస్ కు చెడ్డపేరు వస్తుందని వారు తెలిపారు. ఇటువంటి అరాచక వాదులను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలని కోరారు. అరాచకాలు, తప్పుడు పనులు, దౌర్జన్యాలు చేస్తూ కాంగ్రెస్ పేరు చెబుతున్నారని వారు తెలిపారు. తమపై వార్తా కథనాలు రాసారని కక్షతో పథకం ప్రకారం ఒకే రోజు ముగ్గురు విలేకరులపై దౌర్జన్యాలు, దాడులు చేశారన్నారు.గత కొన్ని రోజులుగా వీరు ఓ ముఠాగా ఏర్పడి కారులో తిరుగుతూ తమకు వ్యతిరేకంగా వార్తలు రాసిన జర్నలిస్టుల పై దాడు చేయటాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని వారు కోరారు. సమాజంలో మీడియాకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. దాడులు చేయటం, అరాచకాలు చేయటం ప్రజాస్వామ్యంలో పద్ధతి కాదన్నారు. వార్తా కథనాలు వచ్చిన సందర్భంలో వాటికి పిల్లి రాహుల్ పాకాలపాటి మోహన్రాయ్ వివరణలు, ఖండనలు సంబంధిత విలేకరులు వార్త కథనాలు ఇచ్చారని అయినా వారిపై రౌడీయిజం, దౌర్జన్యం చేయటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మీడియా ప్రతినిధులపై దాడులు, దౌర్జన్యాలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న అటువంటి వారిపై పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో వారు మరింత తెగబడే ప్రమాదం ఉందని దీనివలన మీడియా స్వేచ్ఛగా పనిచేసే పరిస్థితి కూడా ఉండదన్నారు. పోలీసులు కూడా ఇటువంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని వారు కోరారు,కాంగ్రెస్ ముసుగులో అక్రమాలు,దౌర్జన్యాలకు పాల్పడుతూ, తమపై వార్తలు రాసిన మీడియా ప్రతినిధులపై దాడులు చేస్తున్న వారి పట్ల డిప్యూటీ సీఎం, మల్లు నందినిలు అప్రమత్తంగా ఉండాలని లేనియెడల మీకు ఇటువంటి అరాచకవాదుల వల్ల చెడ్డ పేరు తెచ్చే ప్రమాదం ఉందన్నారు.విలేకరుల సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు,తెల్లాకుల శ్రీనివాసరావు గూగులోత్ నరేష్,ఏసుపోగు బాబు, బూర్గుల అప్పాచారి తదితరులు ఉన్నారు.




## అల్కాపూర్ టౌన్‌షిప్‌లో మహిళపై అసభ్య ప్రవర్తన కేసు ఛేదించిన నార్సింగి పోలీసులు

- సీసీటీవీ ఆధారాలతో నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**రాజేంద్రనగర్ మే 24 డిడి 9 వార్త**

నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన ఘటనను నార్సింగి పోలీసులు ఛేదించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 19వ తేదీన బాధిత మహిళ నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మే 14వ తేదీ మధ్యాహ్నం సుమారు 1:30 గంటల సమయంలో తన రెండున్నరేళ్ల చిన్నారిని సమీపంలోని ప్లే స్కూల్ నుంచి తీసుకుని ఇంటికి వెళ్తుండగా,ఓ గుర్తుతెలియని వ్యక్తి ప్రధాన రహదారి నుంచి ఆమెను వెంబడించి వెనుక నుంచి దుస్తులు పైకి లాగుతూ అసభ్యంగా ప్రవర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొంది.మహిళ అరవడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు.ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్లు 78,79 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా పోలీసులు వడ్డే నాగరాజు (26) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడు ప్రస్తుతం గండిపేట్ మండలం పుప్పాలగూడలో నివాసం ఉంటూ, మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్ మండలం చాకలిపల్లి గ్రామానికి చెందినవాడిగా గుర్తించారు. పోలీసుల విచారణలో నిందితుడికి గతంలో ఎలాంటి నేర చరిత్ర లేదని,ఎలాంటి కేసుల్లో కూడా అతనికి సంబంధం లేదని వెల్లడైంది. ఈ కేసును ఛేదించడంలో ప్రత్యేక బృందాలు సమర్థవంతంగా పనిచేశాయని నార్సింగి ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి తెలిపారు.

## "గెజిట్‌లో మండలం...నేలపై మాత్రం ఇంకా ఎదురుచూపులే"

**డీ డీ 9 వార్త, ములుగు :**

మల్లంపల్లి మండలాన్ని ప్రభుత్వం అధికారిక గెజిట్‌లో ప్రకటించి రెండేళ్లు దాటినా, ఇప్పటికీ పూర్తి స్థాయి పరిపాలన అమలు కాకపోవడం మండల ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేస్తోందని బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం మల్లంపల్లి మండలంలో తాత్కాలిక (ఇన్‌చార్జ్) అధికారులతోనే వ్యవస్థ కొనసాగుతుండడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ, విద్య, వైద్య శాఖల్లో పూర్తి స్థాయి అధికారులు లేకపోవడంతో చిన్న చిన్న పనుల కోసం కూడా ఇతర మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు.

"మండలం ఇచ్చాం" అని చెప్పడం సరిపోదని, పూర్తి స్థాయి కార్యాలయాలు, సిబ్బంది, ప్రజలకు అందుబాటులో సేవలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

ఇన్‌చార్జ్ పాలన కారణంగా అభివృద్ధి పనులు నెమ్మదిస్తున్నాయని, గ్రామాల సమస్యలు వెంటనే పరిష్కారం కావాలంటే మండల స్థాయిలో అన్ని శాఖలు శాశ్వత అధికారులతో సమర్థంగా పనిచేయాలని డిమాండ్ చేశారు.

మల్లంపల్లి ప్రజలు ప్రత్యేక హక్కులు అడగడం లేదని, ప్రభుత్వం ప్రకటించిన మండల హక్కుల అమలు మాత్రమే కోరుకుంటున్నారని అన్నారు. కొత్త మండలంగా ప్రకటించినప్పుడు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోందన్నారు.

అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి మల్లంపల్లి మండలానికి పూర్తి స్థాయి అధికారులను నియమించి, శాశ్వత కార్యాలయాలు ఏర్పాటు చేసి ప్రజలకు న్యాయం చేయాలని బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు.

